# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 24 సెప్టెంబర్ 2024

Digital Edition


## కేఏ పాల్ పిటిషన్ ..





**ప్రజా గొంతుక డెస్క్**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది.కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడుకే ఏ పాల్ తెలంగాణ హైకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. ఒక పార్టీ నుంచి పోటీ చేసి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిటిషన్ లో కోరారు. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్ ఆరు నెలల తిరగకముందే మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారని అందులో మెన్షన్ చేశారు. రాజీనామా చేయకుండా వేరే పార్టీలో చేరి అధికారాలను అనుభవించడం తప్పని ప్రస్తావించారు. ఇది చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది.

## సోనియాపై కంగనా ఆరోపణలు..



ప్రజా గొంతుక డెస్క్

హిమాచల్ ప్రభుత్వం, సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. విపత్తు సాయం కోసం ఉద్దేశించిన నిధులను హిమాచల్ ప్రభుత్వం..సోనియా గాంధీకి అక్రమంగా బదిలీ చేసినట్లు కంగన చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరింది. లేని పక్షంలో ఆమెపై పరువునష్టం కేసు నమోదు చేస్తామని హెచ్చరించింది.ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. కంగనా రనౌత్ తన ఆరోపణలను ఉపసంహరించుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. 'కంగన తన ప్రకటనను ఉపసంహరించుకోకపోతే.. మేం పరువు నష్టం దావా వేస్తాం. ఆమె ఆధారాలతో అలాంటి ప్రకటన చేసింది? సోనియా గాంధీ లాంటి నాయకురాలిపై ఆమె అలాంటి ప్రకటన చేయడం చాలా దురదృష్టకరం.కేంద్రం నుంచి వచ్చే నిధులు లేదా రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన నిధులు సోనియా గాంధీకి ఇస్తున్నారని చెప్పడం కంటే పెద్ద మూర?ప్ ప్రకటన మరొకటి ఉండదు. ఒక్క రూపాయి అయినా దారి మళ్లినట్లు రుజువు చేయాలి. లేదంటే నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి క్షమాపణ చెప్పాలి. లేకుంటే ఆమెపై కాంగ్రెస్ పరువునష్టం కేసు పెడుతుంది' అని తెలిపారు.

## ఉద్యోగాలు కల్పించడంలో

### బీజేపీ ప్రభుత్వం విఫలం

**ప్రజా గొంతుక డెస్క్**



జమ్ముకశ్మీర్లోని శ్రీనగర్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు.మోదీకి తన మన్ కీ బాత్ గురించి మాత్రమే మాట్లాడతారు. కానీ, ఉద్యోగాలు కల్పించడం, పెరుగుతున్న ధరలను నియంత్రించడం వంటి కామ్ కీ బాత్ గురించి మాట్లాడరని విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రభావం పెరుగుతండటంతో ప్రధాని మోదీ ప్రవర్తనలో మార్పు వచ్చిందని అన్నారు. భారత కూటమి, కాంగ్రెస్లు మోదీ సైకాలజీని మార్చేశాయని అన్నారు.'ఈ రోజుల్లో ప్రధాని మోదీ ముఖం మారిపోయింది, ఆయన మూడ్ మారిపోయింది. దీనికి కారణం భారత కూటమి, కాంగ్రెస్ పార్టీ, ఈ దేశ ప్రజలే. ప్రధాని, బీజేపీ విభజన రాజకీయాలు వ్యాప్తి చేస్తున్నారు. గత 10 ఏళ్లలో మోదీ, బీజేపీ ఎక్కడికి వెళ్లినా విద్వేషాన్ని వ్యాపింపజేశారు. అన్నదమ్ములు ఒకరితో ఒకరు పోట్లాడుకునేలా చేశారు, మతాల మధ్య చిచ్చులు పెట్టారు.విద్యావంతులకు ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైంది.దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతోంది. ఇది నరేంద్ర మోదీ యువతకు ఇచ్చిన బహుమతి' అంటూ సెటైర్లు వేశారు. జమ్మూ కాశ్మీర్ను రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని రాహుల్ గాంధీ మండిపడ్డారు

## కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు గుండా రాజ్యం

**ప్రజా గొంతుక డెస్క్**



మెదక్ జిల్లాలోని గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సునీతా ఇంటిపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగామెదక్ జిల్లాలోని గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సునీతా ఇంటిపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు గుండా రాజ్యం నడుస్తుందన్నారు. మొన్న సిద్దిపేటలో నా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి జరిగిందని, నిన్న కౌశిక్ రెడ్డిపై, అర్ధరాత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి జరిగిందని హరీష్ రావు మండిపడ్డారు. బీహార్, రాయలసీమ ఫ్యాక్షన్ లా రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నాడని హరీష్ రావు విమర్శించారు. నిన్న జరిగిన దాడి కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించింద.ఉద్దేశపూర్వకంగా నే మాపై దాడి చేశారని ఆయన మండిపడ్డారు. ఎస్పీ, ఐజీతో మాట్లాడను వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నా అని, వీడియోలు తీస్తున్న హెడ్ కానిస్టేబుల్ పై కూడా కాంగ్రెస్ న్నాయకులు దాడి చేశారన్నారు హరీష్ రావు.ఒకప్పుడు తెలంగాణ పోలీసులు మంచిగా పని చేశారు. ఇప్పుడుకాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ గా పని చేస్తున్నారని, గోమారంలోకాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలివాళ్లపై 307సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని హరీష్ రావు డిమాండ్చేశారు. ఈ ఘటనపై అవసరం అయితే జాతీయ మానవహక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని, కోర్టు మెట్లుఎక్కుతాం%ా%.మా ఓపికకి కూడా హద్దు ఉంటుందన్నారు హరీష్రావు. ఓపికపోతే రాయలసీమ తరహా ఫ్యాక్షన్ రాజకీయాలుమొదలవుతాయని, డీజీపీ ఈ ఘటనపై విచారణ జరిపి చర్యలుతీసుకోవాలని ఆయన కోరారు.

## తెలంగాణకు

### బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి



**ప్రజా గొంతుక డెస్క్**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణకు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. మంత్రివర్గ సమావేశంలో ఎస్ఎల్బీసీ పూర్తిచేసేందుకు రూ.4,500 కోట్ల అంచనాలు పెంచారని, ఇదేమంటే గత పాలకులు చేసిన తప్పు అంటున్నారని.. నాటి ప్రభుత్వంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పోచారం శ్రీనివాస్రెడ్డి లేరా? అని ప్రశ్నించారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష, బీసీ కులసంఘాల సదస్సు ఆదివారం హైదరాబాద్ లక్డీకాపూల్లోని ఓ హోటల్లో జరిగింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం ఇవ్వాల్సిందేనన్నారు. ప్రస్తుతం ఆ ఫైల్ సీఎం చెంత ఉందని, త్వరలో సంతకం అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ కులగణన చేసినా కోర్టులకు వెళ్లి అడ్డుకునే ప్రమాదం ఉందన్నారు. కులగణన, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇప్పుడు కాకుంటే భవిష్యత్తులో మరెప్పుడూ రాదని, దానికోసం రాష్ట్రాన్ని కుదిపితే ఢిల్లీ పీఠం కదిలి భాజపా దిగి వస్తుందని పేర్కొన్నారు.

## శ్రీలంక 9వ అధ్యక్షుడిగా

## దిసనాయకే బాధ్యతలు

**ప్రజా గొంతుక డెస్క్**



దీంతో శ్రీలంక 9వ అధ్యక్షుడిగా దిసనాయకే బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్పీపీ)కి చెందిన దిసనాయకే తన సమీప ప్రత్యర్థి సమగి జన బలవేగయ (ఎస్ జేబీ)కి అభ్యర్థి సాజిత్ ప్రేమదాసపై గెలుపొందారు. దిసనాయకే ప్రమాణ స్వీకారానికి ముందు శ్రీలంక ప్రధాన మంత్రి దినేష్ గుణవర్ధన తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.1968 నవంబర్ 24న శ్రీలంకలోని ఉత్తర మధ్య ప్రావిన్స్ అనురాధపుర జిల్లాలోని తంబుతేగామా గ్రామంలో జన్మించిన దిసనాయకే.. కొలంబోలోని కెలానియా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1987లో జనతా విముక్తి పెరమున(జేవీపీ)లో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. అంతకుముందు విద్యార్థి సంఘాల్లోనూ క్రియాశీలకంగా పని చేశారు. ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసిన ఆయన రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో పార్టీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో ఎన్పీపీ తరపున అధ్యక్ష రేసులో నిలిచారు. అప్పుడు కేవలం 3శాతం ఓట్లు మాత్రమే సాధించారు. తాజాగా 2024లోనూ అధ్యక్షుడిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే 2019లో జేవీపీ పేరు ఎన్పీపీగా మార్చారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:: సెప్టెంబర్:23: షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం - కోటమైసమ్మ, శ్రీకళ ఫంక్షన్ హాల్ నిడమానూర్ మండలం తుమ్మడం గ్రామానికి చెందిన యాదవ సంఘం యువ నాయకులు గంగుల లింగాస్వామి యాదవ్ - స్వరూప యొక్క చిన్నారులు చి"శ్రావ్య, మోక్షజ్ఞ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో గౌరెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ యాదవ్, మున్నూరుకాపు సంఘం ఉప అధ్యక్షులు, తిమ్మాపురం తాజా మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్, యాదవ సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, బుర్రి సతీష్ యాదవ్, మోకరాల అనిల్, శేఖర్ గౌడ్ గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్ ఛార్జీపై 10 శాతం డిస్కౌంట్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్ ఛార్జీపై 10 శాతం డిస్కౌంట్ హైదరాబాద్ నగరంలో నిత్యం ఎంతోమంది ప్రయాణికులు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పుష్పక్ బస్సుల్లో వెళ్తుంటారు. వారి కోసం బస్సు టికెట్ ధరలో 10శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్టు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ముగ్గురు లేదా అంతకన్నా ఎకువ మంది కలిసి గ్రూప్‌గా వెళ్లే వారికి అదనంగా మరో 10 శాతం డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఆఫర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు వర్తించనున్నట్టు తెలిపింది.

# రైతు ఇంట్లో 8 కాళ్లతో జన్మించిన గేదె దూడ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో షాకింగ్ ఘటన జరిగింది. మోద్రా కర్మ చౌరహా గ్రామంలో ఓ రైతు ఇంట్లో ఓ గేదెకు 8 కాళ్లు కలిగిన దూడ జన్మించింది. ఈ వింత దూడను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. రెండు వెన్నుముకలు, 8 కాళ్లు, ఒకే తలతో జన్మించిన ఈ దూడను చూసి అందరూ షాక్ అయ్యారు. కాగా దూడను పరీక్షించిన వైద్యులు జన్యుపరమైన లోపాల కారణంగానే ఇలాంటి దూడలు పుడతాయని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి సిఐటియు.



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 23:షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా

లేబర్ కోడ్ ప్రతుల దగ్ధం...కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తుంది బిజెపి ప్రభుత్వం అంటూ.. ఎద్దేవా...దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుంది అంటూ ఆరోపణ...లేబర్ కోడ్ ల వలన వేతనాల పెంపు కోసం బెరసారాలాడే హక్కు కార్మిక వర్గం కోల్పోతుంది...సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి...

# ప్రజల సంక్షేమ అభివృద్ధికికృషి:ఎమెల్సీ శంభీపూర్ రాజు..



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు సోమవారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారిస్తామని తెలిపారు.

# దశ దిన.కార్యక్రమంలో పాల్గొన్న బి పి ఆర్, వై డి ఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్:23 షేక్ షాకీర్

నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి చిలిపి రెడ్డి సరోజినమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న చిలిపిరెడ్డి సరోజనమ్మకుమారుడు, చిలిపి రెడ్డి వెంకట్ రెడ్డి, మరియుబిపిఆర్ ,వైడి ఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ కుమార్,మూడో వార్డ్ మెంబర్ జినకల యాదయ్య పాల్గొన్నారు

# మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్23: షేక్ షాకీర్)మిర్యాలగూడ:: నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే.బి ఎల్ ఆర్డాక్టర్లు సమయపాలన పాటించాలని హెచ్చరికగర్భిణీ మహిళలకు ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకుండా మెరుగైన వైద్యం అందించాలిపేషంట్లతో మాట ముచ్చట.చేశారు

# అంబేద్కర్ విగ్రహం పై దాడి దురదృష్టకరం

చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్





ప్రజా గొంతుక న్యూస్:: సెప్టెంబర్ :23 షేక్ షాకీర్:నల్లగొండ జిల్లా

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి చాలా దురదృష్టకరం తక్షణమే దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అనంతరం రాష్ట్రంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిను ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి ::సెప్టెంబర్ 23:: షేక్ షాకీర్: మిర్యాలగూడ ::నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఉదయం ఓపి సమయంలో ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేసెంట్స్ తో మాట్లాడారు అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలన పేసెంట్స్ దూరప్రాంతాల నుంచి వచ్చి వైట్ చేస్తుంటారు.. కావున సిబ్బంది సమయ పాలన పాటించాలి 10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలి అని అన్నారు.ముఖ్యంగా హాస్పిటల్స్ కి వచ్చిన గర్భిణీ మహిళలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలి వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదు అని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులు

# సూర్యాపేటలో పునరుద్ధరించాలి




## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

సూర్యాపేటలో ఐటి హబ్ ఇండస్ట్రియల్ పార్కులు పునరుద్ధరించాలి సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులు తిరిగి పునరుద్ధరించాలని ఆయన అన్నారు. జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. ఐటీ హాబ్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఐటి హబ్ ను ఎన్నికలకు ముందు లాంచనంగా ప్రారంభించింది ఎన్నికలలో ప్రభుత్వం మారడంతో నూతన ప్రభుత్వానికి ప్రాధమ్యాలు మారిపోవడంతో ఐటి హబ్ పూర్తిగా గాలికి వదిలేసినట్లయింది. నిజానికి ఐటీ హబ్ ఏర్పాటు చేయడానికి రెండేళ్ల కృషి ఉంది అందులో యూఎస్ లో ఉన్న అనేక కంపెనీలను సూర్యాపేటలో పెట్టడానికి ఒప్పించడం వాటిలో దాదాపు దాదాపు10 కంపెనీలు ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం అంగీకరించడం తో ఐటీ హబ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సెంటీఫోర్స్ సంస్థ నిర్వాహకులు రజనీకాంతు సంఘాని ఐటీ హబ్ కోసం తీవ్రంగా ప్రయత్నించి ఓ మేరకు విజయం సూర్యాపేట సమీపంలో ఉన్న బాల్యంలో గ్రామానికి చెందిన రజనీకాంత్ సూర్యాపేటకు తన వంతుగా ఏదైనా ఒక నిర్మాణాత్మక కార్యక్రమంనీ సాధించాలని ఐటి హబ్ ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో విస్మయానికి గురి అయ్యారు ఇటీవల అమెరికా టూర్ లో రజనీకాంత్ సూర్యాపేటలో ఐటి హబ్ తిరిగి ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విన్నవించుకున్నాడు. తిరిగి ముఖ్యమంత్రి గారు కూడా త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కావున దాన్ని తిరిగి పునర్ ప్రారంభించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో ఆ కోరిక నెరవేరాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కోసంపెట్టడం పెట్టుబడి పెట్టడానికికలెక్టరేధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ యాప్ ను తీసేశారు. అలా తీయడం వల్ల సర్టిపై కాపీలు ఆన్లైన్లో రావట్లేదు. అవి బ్యాంకు లోన్ గాని వ్యక్తిగత పనులకు గాని అవసరం ఉంటది. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. పది వేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా గతంలో ఇంటి నెంబర్ ఇచ్చి అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో రిజిస్ట్రేషన్లు కాక యజమానులు ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. అన్నారు. అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వస్తువులు లేక నిత్యం కార్యాలయం పనుల మీద వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం కృష్ణానగర్లో గతంలోనే 8 గుంటల స్థలాన్ని గుర్తించారని ,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వస్తువులు కల్పించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ గౌరవ సలదారుడు మందాది గోపాల్ రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధ్యాపకుని నియమించాలని

# మంత్రి పొంగిలేటి కి వినతి పత్రం

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణ పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇల్లందు మార్కెట్ యార్డ్ దగ్గర ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి అధ్వర్యంలో కలిసి సివిక్స్ సబ్జెక్ట్ కు ప్రత్యేక అధ్యపకున్ని నియమించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా 50 సంవత్సరములుగా ఒకే అధ్యాపకునితో రెండు సబ్జెక్టులు చెప్పిస్తున్నారు. వాస్తవానికి హిస్టరీ మరియు సివిక్స్ సబ్జెక్టులు రెండూ వేరు వేరు. హిస్టరీ అధ్యాపకునితో సివిక్స్ కూడా పాఠాలు చెప్పిస్తున్నారు.ఈ విధానం వలన అటు అధ్యాపకుడు,ఇటు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇల్లందు, టేకులపల్లి, పాల్వంచ, బూర్గంపాడు, దుమ్ముగూడెం, కొత్తగూడెం, ములకలపల్లి, గుండాల కళాశాలల్లో వున్నది. కొత్తగూడెం జిల్లాలోని 8 కాలేజీల్లో మాత్రమే ఈ విధంగా వున్నది.కావున ఈ విషయాన్ని పరిశీలన చేసి సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకున్ని నియమించగలరని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వి వివేక్,బి సంతోష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో. ఎస్సై

# యుగంధర్ గౌడ్ కు సన్మానం.

## వలిగొండ. సెప్టెంబర్ 23
## ప్రజా గొంతుక ప్రతినిధి





. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు గంధ మల్ల గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గంధ మల్ల దానయ్య. గంధ మల్ల బాలయ్య గంధ మల్ల నరసింహ లో డే యాదయ్య. బొడిగె లింగస్వామి బొడిగె నరసింహ బాలగోని నరసింహ మునుకుంట్ల ఎల్లయ్య బొడిగ పెంటయ్య బొడిగె రాజు బొడిగె బక్కయ్య బొంగు నరసింహ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని భవనాలను నిర్మిస్తుంటే

# దివాకర్ రావు కొమ్ము కాయ లేదా

## చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది స్వపక్షమైన విపక్షమైన నేను ప్రజల పక్షానే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం సమీపంలోని టీ.బీ.జీ.కే ఎస్ నాయకుడు ఢీకొండ అన్నయ్య భవనం అక్రమ నిర్మాణం అయినందునే అధికారులు నిబంధనల ప్రకారం కూల్చివేశారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరని అన్నారు. బీఆరెస్ ప్రభుత్వ హయాంలోనే భవనం ప్రభుత్వ భూమిలో ఉందని అప్పటి తహసీల్దార్ నోటీసులు జారీ చేసారని అప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బీఆరెస్ నేతల అక్రమాలకు దివాకర్ రావు కొమ్ముకాశారని ఆరోపించారు. మున్సిపల్ లో ఉద్యోగాలు పెట్టిస్తానని కౌన్సిలర్ హరికృష్ణ డబ్బులు తీసుకుని పని పెట్టించక పోగ డబ్బులు తిరిగి ఇవ్వలేదని అందుకే బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్నారన్నారు. బేర సత్యనారాయణ పై అనేక ఫిర్యాదులు ఉండగా బాధితుల పక్షాన నిలవకపోగా దివాకర్ రావు రోడ్లపై ఆందోళన చేయడం శోచనీయమని అన్నారు. లక్సెట్టిపేట లో ముత్తె సత్తయ్య,దండేపల్లి లో హరినాయక్ అనే బిఆరెస్,బీజేపీ నాయకులు భూ ఆక్రమణలకు పాల్పడ్డారని అభియోగించారు. తప్పు ఎవరు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తాను ప్రజల పక్షాన ఉంటాను తప్ప తప్పులు చేసే వారికి మద్దతు ఇవ్వమని ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. మంచిర్యాలలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యం కోసం కొంత కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పడం లేదని అన్నారు.మంచిర్యాలలో గంజాయి అమ్మకం, సేవించడాన్ని తాను తీవ్రంగా పరిగనిస్థానని అన్నారు. గంజాయి ఆనవాళ్లు మంచిర్యాల లో కనిపించవచ్చు వద్దని పోలీస్ లను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. స్వపక్షం, విపక్షం అనే భేదం లేదని గంజాయి కేసులో ఎవరు పట్టుబడిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. రాత్రి యువకులు బయట తిరగవద్దని సూచించారు. మాతా, శిశు ఆసుపత్రికి అనుమతిమంచిర్యాల ఐబీ స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణంకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. కొద్దీ రోజుల్లో నిర్మాణం పనులు చేపడు తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై

# పోరాటాలకు సిద్ధమవ్వాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ అజీజ్ భాష ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ సయ్యద్ అజిత్ పాషా పిలుపునిచ్చారు సిపిఐ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని ఓ కు హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారితో కలిసి హాజరయ్యారుజిల్లా కార్యవర్గ సభ్యుడు పామిడి శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు అజయ్ పాషాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని కార్పొరేట్లకు పెద్దపీట వేసి నిరుపేదలను నట్టేట్ల ముంచుకున్నాడని వారు విమర్శించారుదేశంలో దోపిడి అవినీతి పెట్రేగిపోతున్నదని పేదలను దోచి గద్దలకు పెడుతున్న నరేంద్ర మోడీ విధానాలను ప్రజా పోరాటాల ద్వారా తిప్పి కొట్టకపోతే దేశ భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని వారు అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పానుగంటి పర్వతాలు పుస్తకాల నర్సింగ్ రావు ఎం యాదిరెడ్డి పై మీద కావలి నరసింహ ఓ యాదయ్య కే రామస్వామి టి రామకృష్ణ పబ్బతి లక్ష్మణ్ ప్రభు లింగం ఎం శ్రీను బుద్ధుల జంగయ్య బాతరాజు నరసింహ ఆర్ యాదగిరి నీలమ్మ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి వనంపల్లి జైపాల్ రెడ్డి దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య కార్పొరేషన్ ను మరింత బలోపేతం చేయాలి

**నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ రాజు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



గిరిజన అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఏకలవ్య కార్పొరేషన్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ రాజు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరారు. సోమవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో గిరిజన నేతలతో కలిసి మంత్రికి వినతి పత్రం ఏకలవ్య కార్పొరేషన్ చైర్మన్ గా పార్టీతో పాటు జాతి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తులకు ప్రాధాన్యత నివ్వాలని ఏకలవ్య కార్పొరేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని చేతి వృత్తుదారులకు రుణాలు అందజేసేలా కృషి చేయాలని కోరారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపందల చర్య

**దోషులను కఠినంగా శిక్షించాలి మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం బీమనపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వలిగొండ మండల మాల మహానాడు అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ సోమవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఎన్నో ఒడిదొడుకులకు ఓర్చి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, కుల మతాలకు అతీతంగా సర్వ హక్కులు కల్పించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం పిరికిపందల చర్య అని అలాంటి దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గురునాథ పెళ్లికి వెళ్లే రోడ్డు మార్గంలో ఓటాగు దగ్గర రోడ్డు నిర్మాణం.

**డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులతో. వలిగొండ సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పెళ్లి గ్రామానికి వెళ్లే ఓటాగు దగ్గర రోడ్డు డ్యామేజీ కావడం వలన అక్కడి గ్రామంలోని ప్రజలు రావడం పోవడం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులతో జెసిబి ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మొరం పోయించి సదును చేయించినారు. గ్రామ ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోట భాస్కర్ తోట రమేష్ నరాముల కొమురయ్య నరాముల మల్లయ్య తోట రామసుఖం తోట రఘుపతి తోట నవీన్ రఘు మరియు గురునాథ్ పెళ్లి గ్రామ యువకులు నాయకులు పాల్గొన్నారు.

# సినీ హీరో సుమన్ తో కుంపు మాస్టర్ నరేష్ విద్యార్థులు ప్రతిభ

**ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 23**







ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే కుంపు అండ్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2024 కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం యూసఫ్ గూడ హైదరాబాద్ లో తైక్వాండో నేషనల్ ప్లేయర్ సింధు తపస్వి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22న ఆదివారం నేషనల్ లెవెల్ పోటీలు జరిగాయి. గండి మైసమ్మ అక్షయ్ ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్ టోర్నమెంట్ చీఫ్ గెస్ట్ కరాటే మాస్టర్ సినీ హీరో సుమన్ తల్వార్ అక్షయ్ ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్ సినీ హీరో సుమన్ తో తీసుకోవడం జరిగింది కుంపు మాస్టర్ నరేష్ రెఫరీ అవార్డు అందుకోవడం జరిగింది

# ఫీజు ఇవ్వలేదని కుట్లు తొలగించిన ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బంది

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక. (కరుణాకర్)




నేటి సమాజంలో సమస్యల కు అనుగుణంగా డాక్టర్ అంటే దేవుడితో సమానమని భావించే ఈ సమాజంలో తలదించుకోవాల్సిన పరిస్థితి చోటుచేసుకు వైద్యో నారాయణ అంటారు పెద్దలు, అలాంటి నానుడి ఈరోజుల్లో డబ్బులుంటేనే చికిత్స, లేదంటే ప్రాణాలు వదిలేసింది. అలాంటి ఘటన కామారెడ్డి జిల్లాలో వింత గటన చోటుచేసుకుంది. శీను అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్ర గాయాలతో హాస్పిటల్ చేరిన క్షతగాత్రునికి చికిత్స చేసిన పిదప సిబ్బంది ఫీజు చెల్లించలేదని కుట్లు విప్పేసిన వైనం కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శ్రీను అని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలం ఆసుపత్రిలో చేరి 300/- కన్సల్టెంట్ ఫీజ్ చెల్లించి తదుపరి వైద్య సిబ్బంది. డ్రెస్సింగ్ చేసి కుట్లు వేసిన తదుపరి డబ్బులు డబ్బులు చెల్లించాలని, లేనిది హాస్పిటల్ నుండి వెళ్ళనివ్వబోమని వైద్య సిబ్బంది అడ్డుకున్నారని సమాచారం. శతకాత్రుడు నా దగ్గర డబ్బులు లేవు డబ్బులు పే చేసుకోండి అని చెప్పినా కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వేసిన కుట్లను తొలగించిన వైనం కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై జిల్లా ఉన్నత వైద్య సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్టా లేనట్టా? ముఖ్యంగా ఈ యొక్క ఆస్పత్రి యజమాని అండ్ డాక్టర్, ఓ జిల్లా ప్రభుత్వ ఉన్నత వైద్యాధికారి కొడుకు అని సమాచారం విశ్వసనియ సమాచారం. క్రెడిట్ కార్డు తో బిల్ చెల్లించడం పై దవాఖాన సిబ్బంది నిరాకరించారు. అంతటితో ఆగకుండా యువకుడితో పాటు వెంట ఉన్న స్నేహితుల పై దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి యువకుడికి వేసిన కుట్లను విప్పేసి పంపించారు.

# ప్రభుత్వ పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహనా.

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట కొత్తపల్లి హై స్కూల్ లో స్వచ్ఛత పై స్కూల్ పిల్లలతో మరియు అధ్యాపకులతో ప్రతిజ్ఞతో పాటు, తడి చెత్త మరియు పొడి చెత్త సేకరణ పై అవగాహన మరియు పిల్లలతో మానవహారం చేయించడం జరిగింది. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛత లో భాగస్వాములు కావాలని మరియు మీ కుటుంబ సభ్యులతో కలిసి మన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారిన పడకుండా రక్షించుకోవచ్చు అని తడి చెత్త మరియు పొడి చెత్త పై మీ తల్లి దండ్రులకి అవగాహన తీసుకురావాలని తగు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవాలి స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: సెప్టెంబర్ 23: నాగార్జునసాగర్ నియోజకవర్గం: హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్వచ్ఛత హి సేవా స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా హాలియ మున్సిపాలిటీలో స్వయం సహాయక సంఘాల (మెప్మా) ద్వారా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కల్పించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి, దిశా నిర్దేశం చేశారు. తదనంతరం 1వ వార్డ్ నందు స్వచ్ఛతా ప్రతిజ్ఞ,పరిసరాల పరిశుభ్రత మరియు తడిచెత్త పొడి చెత్త ను వేరు చేయు విధానాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవి కుమార్ , మున్సిపల్ స్టాఫ్ మరియు మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్.

**ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్) సెప్టెంబర్ 23.24.**



ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు సత్వర పరిష్కారానికి అందజేశారు. భూ సంబంధ, వ్యక్తిగత, తదితర సమస్యలపై పలు అర్జీలను తీసుకొని ఆయా సంబంధిత అధికారులకు పంపించారు. వచ్చిన అర్జీలను ఆన్ లైన్ లో పొందుపరచడం, వాటి పరిష్కారం, అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు (120) అర్జీలు రావడం జరిగిందని చెప్పారు. ఈ ప్రజావాణి లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ అధికారులు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుని కలిసిన ఇసనపల్లి

# కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ప్రజా గొంతుగా కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23.24.(కరుణాకర్) ఇసనపల్లి కాంగ్రెస్ నాయకులు రా మారెడ్డి ప్రతినిధి ( ప్రజా గొంతుక) సెప్టెంబర్ 23.24**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులుహైదరాబాద్ లోనీ తెలంగాణ రాష్ట్ర పీసీసీ నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ గాంధీ భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. అలాగే శ్రీ భైరవ స్వామి ఫోటో అందజేశారు. దక్షిణ కాశీగా పిలవబ పడుకున్న పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ కి రమ్మని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి మహేష్ కుమార్ గౌడ్ కొద్ది రోజుల్లో ఇసన్నపల్లికి వస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసన్నపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ బైరు యాదవ్, కందూరి లింబాద్రి, చింతల రవీందర్ ముదిరాజ్,తుమ్మల రమేష్ యాదవ్,దోమకొండ రాజు యాదవ్, చెట్టుపల్లి బైరు, రెడ్డి మైపాల్,రెడ్డి పేట బాలయ్య,బంటు రాజేందర్దండే బోయిన సతీష్,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం నిషేధించిన గుట్కా,అంబర్ అమ్మకాలపై

# “టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు”

**జనగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన 8,36,920/-రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను, స్వాధీన పరుచుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు** వరంగల్, సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):



నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధించిన సందర్భంగా, సీ.పి అధేశాలతో, వరంగల్ కమిషనరేట్ ప్రాంతములో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కమిషనరేట్ అంతటా నిఘా ఉంచి, జనగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన 8,36,920/- రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను తన ఇంట్లో డంప్ చేసి స్థానిక ధుకాణాలకు విక్రయించేందుకు కారులో తీసుకువెళు _న్నటుగా ఒప్పుకొన్న నింధితుడిని స్థానిక జనగాం పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించడం జరిగింది .నింధితుని వివరాలు“గమన రామ్ తండ్రి వాసన రాంజీ, వయస్సుబీ 29 సంవత్సరాలు, %హాఎ%: వ్యాపారం, %తీ/శీ% వాసదైనది, తిలోడా, తిలోరా, జలోర్ జిల్లా, రాజస్థాన్.”కేసు సొత్తు మొత్తము విలువ రూపాయలు 8,36,920/–నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీధర్, సబ్–ఇన్స్పెక్టర్ వి దిలీప్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సి.పి అభినందించారు.

## కేటీఆర్ తో టిఆర్ఎస్ నాయకుల.దాడులపై చర్చించిన

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా చెన్నూర్**





నియోజకవర్గంలో జరుగుతున్నటు వంటి విషయాలపై కేటీఆర్ తో మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ చర్చించినారు రెండు మూడు రోజులలో బాల్క సుమన నియోజకవర్గం విచ్చేసి ఇక్కడ జరుగుతున్న పరిణామాల పై నాయకులకు కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపి వాళ్ళ పై జరుగుతున్న దాడుల గురించి సూచనలు సలహాలు ఇవ్వనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే విధంగా ఎలాంటి వ్యూహాలను అవలంబించాలో చర్చించనున్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు బనయిస్తున్న సంగతి చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రధాన అనుచరులు కాంగ్రెస్ నాయకులు ఇటు బీఆర్ఎస్ నాయకులను అటు ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్న విషయాల గురించి వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా నమ్మించి మోసం చేశారని ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో వైఫల్యం చెందిందని ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు ఓటు రూపంలో ప్రజలు బుద్ధి చెప్తారని అప్పటివరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా పరిస్థితులకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు

## 50 వసంతాల సభకు విద్యార్థులు తరలి రండి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పి.డి.ఎస్.యు.50 వసంతాల స్వర్ణోత్సవాల ను పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది.భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు. దిక్సూచిలా నిలిచిందని, 50 ఏళ్ల లో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన ,సమసమాజ స్థాపనే ధ్యేయంగా పి డి ఎస్ యు పోరాడిందని పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ,భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ తెలిపారు.సోమవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించటం జరిగింది.సందర్భంగా కాంపాటి పృథ్వీ,మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం,గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు,రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు.పి.డి.యస్.యు ఆవిర్భావం నాటినుండి,అధిక ఫీజులకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా,మహిళలపై దాడులు,సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి.డి.ఎస్.యు. పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన

# దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి..

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి**



భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం. యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) రాజేష్ చంద్ర ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందిఈనెల 21వ తేదీన అంబేద్కర్ విగ్రహం ను దుండగులు ధ్వంసం చేసి కుడి చేయి విరగ్గొట్టడం జరిగిందిదేశంలో రోజు రోజుకు దళితుల పట్ల వివక్ష పెరిగిపోతున్నదని, జాతీయ నాయకుల పట్ల కులగజ్జితో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలికావున అట్టి సంఘటనకు భాద్యులైన వారిని తక్షనమే గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బట్టు రామచంద్రయ్య. బర్రె జహంగీర్. దుబ్బ రామకృష్ణ. సిల్పంగి.శివలింగం. ఇటికల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో

# ఎక్కడ జరిగింది .

40% మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందిదళిత బంధు ఇవ్వకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం. రుణమాఫీ రైతు భరోసా ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాం! హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లకు గాను కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో మీటింగ్ పెట్టినప్పుడు రుణమాఫీ మొత్తం 49 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పి తర్వాత తొండి చేసి రైతుల రుణమాఫీ విషయంలో 100శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేశాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో 7500 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశామని చెప్పారని అన్నారు. అసలు ఈ ప్రభుత్వం రైతులతో ఎందుకు ఆడుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ 40శాతం మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఇంకా కొన్ని రోజులు అయితే పంటలు కోతలు కూడా పూర్తవుతాయని అన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ప్రభుత్వం రెండు ఎకరాలు మూడెకరాల అంటూ మాట్లాడుతుందని, రైతులందరికీ షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా రుణమాఫీ పూర్తి చేయని యెడల కాంగ్రెస్ నాయకులను మొదలు పెట్టుకొని ముఖ్యమంత్రి వరకు బయట తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బందు పైలెట్ ప్రాజెక్టును హుజురాబాద్ లో 18 వేల కుటుంబాలకు అందించారని, దీంట్లో రెండో విడత 50వేల నుంచి మొదలుకొని ఐదు లక్షల వరకు సుమారు 5 వేల కుటుంబాలకు రావలసి ఉందని వారందరికీ అకౌంట్లో డబ్బులు జమ అయి కూడా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి వారికి రెండో వింత దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండో విడత వెంటనే ఇవ్వకుంటే దళితులందరితో కలిసి కలెక్టరేట్ ముట్టడించడంతో పాటు కాంగ్రెస్ నాయకులను ఊళ్లలో తిరగనివ్వమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, పొన్నగంటి సంపత్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ చర్ల ఆధ్వర్యంలో లింగాపురం గ్రామం లో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది.52 మంది చిరు వ్యాధులకు వైద్యం తీసుకోగా జ్వరం తో బాధపడుతున్న ఇద్దరికి వైద్యం అందించటం జరిగినది.ముప్పై సంవత్సరాలు పైబడిన వారు సుగర్ మరియు బీపీ పరీక్షలు చేయించుకోవాలని.బీపీ షుగర్ ఉన్నట్లయితే గవర్నమెంట్ హాస్పిటల్ లో మందులు దొరుకుతాయి కనుక ఈ సేవలు ఉపయోగించుకోవాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాల్ కృష్ణ ,హెల్త్ సూపర్ వైజర్ రాం ప్రసాద్,హెల్త్ అసిస్టెంట్ జోగమ్మ,స్వరాజ్య లక్ష్మీ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

### లేబర్ పత్రాలను దగ్ధం చేసిన కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాల పై కార్మిక వర్గం ఉద్యమించాలి ప్రజా గొంతుక సెప్టెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి






అశ్వరావుపేట నియోజకవర్గ ములకలపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్ 23 బ్లాక్ డే పాటిద్దాం... సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకోచ్చిన నాలుగు లేబర్ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎమ్ డి యూసఫ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,ఐ ఎఫ్ టి యు మండల నాయకులు కోర్సా రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సెప్టెంబర్ 23 సోమవారం నాడు బ్లాక్ డే సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్ టి యు,ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి లేబర్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.అనంతరం తాసిల్దార్ పుల్లారావు కి మెమొరండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కీలకమైన కోవిడ్ సమయంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఆనాడు బ్రిటిష్ పాలకులపై పారాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల సంపదను పెట్టుబడి దారులకు అప్పజెప్పే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని నాలుగు లేబర్ చట్టాలను అమలు చేసే ప్రయత్నం ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గం 8 గంటల పని విధానం,యజమాన్యంతో భేరసారాలు ఆడే ఒప్పందాల హక్కు,ప్రస్తుతం ఉన్న కార్మికులకు రక్షణ చట్టాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.కార్మిక హక్కులను కాలరాసి,యాజమాన్యాలకు లాభం కలిగించే విధంగా ఈ లేబర్ నాలుగు చట్టాలు ఉన్నాయని అన్నారు.కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం కలిగించాలని,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్ కె జాబ్బార్,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను,పుష్పా,జయ,పద్మ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 25 ను సవరించాలి రద్దు చేయాలి

### డిటీ ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జీవో 25 ను సవరిస్తూ ప్రాథమిక పాఠశాలలను రక్షించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ల జీవో నెంబర్ 25ను, తీసుకువచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందన్నారు. జీవో 25 ప్రకారం 1-10 మందికి ఒక ఉపాధ్యాయుడు, 11- 60 మంది పిల్లలు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయుల, 61-90 మంది పిల్లలు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులు, 91-120 మంది పిల్లలు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు, 121%-%150 మంది పిల్లలు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయలు పనిచేయాలని అన్నారు, ఈ జీవో ప్రకారం ఉపాధ్యాయులు సర్దుబాటు చేసే ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటాడన్నారు. అంతే కాకుండా 60 మంది పిల్లలు ఉన్నా కూడా ఇద్దరు ఉపాధ్యాయులు 18 సబ్జెక్టులను ఎలా బోధిస్తారని అన్నారు. ఇది చాలా అన్యాయం. ఈ జీవో అశాస్త్రీయంగా ఉందన్నారు, కావున ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, ఐదు తరగతులకం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెడ్ మాస్టర్ పోస్టును నింపాలన్నారు. ఈ విదంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. కావున 'జీ.వో. 25 ను సవరించాలన్నారు రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాలా నరహరి, రాష్ట్ర ఎడిట్ కన్వీనర్ పి ఈశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్. సంపత్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సిహెచ్ వేణు, వీణవంక అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, శంకర పట్నం అధ్యక్షులు రమేష్ సార్, ప్రధాన కార్యదర్శి కనకం వెంకట స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రత్నం,చంద్రశేఖర్, రాజిరెడ్డి,బలరాం, రవి శ్రీనివాస్,స్వామి, కనకం పద్మ, వి రాజేందర్, ఎన్ సదానందం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసు నిబంధనలు రూపొందిస్తాం పదోన్నతుల కేలండర్ అమలు చేయిస్తాం గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

### ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ /మహమ్మదాబాద్ సెప్టెంబర్ 23





తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనలు రూపొందించడానికి నిపుణులచే కార్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని సర్వీస్ రూల్స్ రూపొందించడంతో పాటుప్రతి వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతుల కార్యక్రమాన్ని పూర్తి చేసి విద్యా సంవత్సరానికి ఆటంకం లేకుండా సజావుగా పాఠశాలలు నడవడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.సోమవారం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచందర్ రాథోడ్ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పట్టించుకోలేదని, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే పాఠశాల విద్యావ్యవస్థ అభివృద్ధికి బదిలీలు, పదోన్నతులు, ఉచిత విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు చేపట్టి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.అనంతరం మహమ్మదాబాద్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఎన్నికలు నిర్వహించారు.మహమ్మదాబాద్ మండలం మరియు గండీడ్ మండల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మహమ్మదాబాద్ అధ్యక్షులుగా జయసూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గా అన్నపూర్ణ, మండల ఉపాధ్యక్షులుగా విశాల్ ఎన్నికయ్యారు.గండీడు మండల అధ్యక్షుడుగా జి. మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గా డి. సంజీవరెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు జయసూర్య, అన్నపూర్ణ, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి స్ఫూర్తితో మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్, రామచందర్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, విశాల్, శ్రీనివాసులు, మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మేటికి సమ్మిరెడ్డికి ఘన నివాళి

### నివాళులర్పించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన దశదినకర్మ సంతాప సభలో భాగంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్లు తక్కలపల్లి రాజేశ్వరరావు, గందె రాధిక శ్రీనివాస్ లు ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అదేవిధంగా హుజూరాబాద్నియోజకవర్గంవీణవంక మండలం కొండపాక గ్రామంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు నాయినమ్మ ఆవాల మణేమ్మ (మాజీ ఎంపిటిసి) ఇటివల అనారోగ్యంతో మరణించిగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రి,స్కాలర్షిప్ బకాయిలు "వెంటనే విడుదల చేయాలి"

### యూనివర్సిటీ వీసీల నియామకం జరిగేది ఇంకెప్పుడు.. విద్యాశాఖ సిఎం వద్దే ఉన్నా విద్యాశాఖలో సమస్యలా.. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్..




వరంగల్, సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడం లో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీల్లో రోజురోజుకు విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నయాని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ తనవద్దే ఉంచుకున్న సిఎం రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేయకుండా విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం శివనగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయం తమ్మెర భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలో సమస్యలు నిలయంగా మారాయని గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, నిర్వీర్యానికి గురైందని తెలంగాణలో మే 21న యూనివర్సిటీ వీసీల పదవి కాలం పూర్తయితే 15 రోజుల్లో సెర్చ్ కమిటీ సమావేశాల ద్వారా వీసీల నియామకం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా వీసీల నియామకం చేపట్టకపోవడం అంటే ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లడమేనని సీఎం రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్న ఎందుకు విద్యాశాఖలో ఇంత నిర్లక్ష్యం జరుగుతుందని ఒక్కో యూనివర్సిటీ వీసీ కోసం దరఖాస్తు చేసుకున్నారని అందులో ఒక్కరిని వీసీగా సెర్చ్ కమిటీ సమావేశం ద్వారా నియామకం చేయడానికి ఎందుకింత నిర్లక్ష్యమని,తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలను గత ప్రభుత్వంలో చాలా నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ విషయంలో, కొత్త రెగ్యులర్ కోర్సుల విషయంలో, ఖాళీగా ఉన్న పోస్టుల మంజూరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ పై సమీక్ష చేసి విద్యారంగంలోని అన్ని విభాగాల్లో అన్ని విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేద విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని పలు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నాయని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీల నియామకాలను త్వరగా నియమించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి దిడ్డి పార్థసారధి ల్యాదల్ల శరత్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు అంజి, జిల్లా నాయకులు శివ కుమార్, అభిరామ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ధ్రువ పత్రాల అందజేత



మహిళలకు మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ ధ్రువ పత్రాలను అందజేత

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రామచందర్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని కుసుమ సముద్రం, అనంతసాగర్,గోరిగడ్డ తండా గ్రామాలలో పరిగి శాసనసభ్యులు,డీసీసీ అధ్యక్షులు,డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో 2 లక్షల రైతు రుణమాఫీ పై కుసుమ సముద్రం గోరిగడ్డ తాండ రైతులతో మాట్లాడుతున్న డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదిరాజ్,కార్యదర్శి గోపాల్ నాయక్,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రామచందర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాబట్టి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ దెయంగా పని చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజీలన్న,మైనారిటీ అధ్యక్షులు జలీల్ బాయ్,మహేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,రామచంద్రయ్య,కృష్ణయ్య, జంగయ్య, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# కిశోర బాలికలు సరియైన పోషకాహారం తీసుకోవాలి




**అనుముల మండలం లో పోషణ మాసం ప్రోగ్రామ్**

**(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 23:షేక్ షాకీర్:: నాగార్జున సాగర్ నియోజక వర్గం::హాలియా**

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల, హాలియా మండలంలోనీ జడ్.పి.హెచ్.ఎస్ హాలియా, ఎం ఆర్ సి హాలియా, జడ్.పి.హెచ్.ఎస్ మారేపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ చలమారెడ్డి గూడెం లో, కిశోర బాలికలకు పోషణ మాసం ప్రోగ్రామ్ ఏర్పాటుచేసి పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం స్థానికంగా లభించే రాగులు, సజ్జలు, జొన్నలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, బెల్లం రోజువారి ఆహారంలో చేర్చుకోవాలని, ఇలా సమతులంగా తీసుకోవడం వలన పిల్లలు రక్తహీనత లోపం ఏర్పడకుండా ఉంటుందని చదువులో ఆటలలో చురుకుగా ఉంటారని చెప్పడం జరిగింది, తదుపరి పిల్లలచే ప్రతిజ్ఞ ,సైకిల్ ర్యాలీ చేయించి బాలికలకు అందరికీ హెచ్ బీ టెస్టులు చేయించి పిల్లలందరికీ ఐరన్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏ సి డి పి ఓ సువర్ణ మేడం , సూపర్వైజర్ సరిత మేడం ,అంగన్వాడీ టీచర్స్,కల్పన, విజయ, వజ్రమ్మ, పుష్ప, రాజ్యలక్ష్మి, నర్మద హెల్త్ స్టాప్, ఆశాలు స్కూల్ టీచర్స్ పాల్గొనడం జరిగింది

# గాయకుడు రమాచారికి కిన్నెర అవార్డు.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23:**




మెదక్ జిల్లా.శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కొమండూరి రామాచారికి కిన్నెర బాలు పురస్కారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మంగళవారం పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు, సినీ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ చేతుల మీదుగా అందుకోనున్నారాని ఆయన బాల్యమిత్రుడు శివంపేట మండలం, గూడూరు గ్రామ నివాసి జిన్నారం పెద్దగౌని సూర్యం కుమార్ గౌడ్ తెలిపారు. కిన్నెర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పద్మ విభూషణ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం వర్ధంతి నిర్వహిస్తామని తెలిపారు.

# రేషన్ డీలర్లకు గౌరవ వేతనం

# ఇవ్వాలని ప్రజావాణిలో ఫిర్యాది



**రేషన్ డీలర్ల అధ్యక్షుడు బచ్చు రాము .... వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**

వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల వ్యవస్థ పుట్టినప్పటి నుండి ప్రభుత్వానికి వారధిగా నిలిచిన రేషన్ డీలర్లను చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వాలు కరోనా సమయంలో రేషన్ డీలరు ప్రాణాలకు తెగించి రేషన్ బియ్యం ఇవ్వడం జరిగింది. చాలామంది రేషన్ డీలర్లు చనిపోవడం జరిగింది చనిపోయిన డీలర్ కు ఇన్సూరెన్స్ కూడా ఇవ్వలేదు ఇట్టి రేషన్ డీలర్లకు ఎన్నికల సమయంలో హామీ ఇస్తారు మరిచిపోతారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5,000/- మరియు క్వింటాలుకు రూ,,300/- కమీషన్ ఇస్తామని హామి ఇచ్చియున్నారు.వనపర్తి జిల్లాలోని రేషన్ షాప్లకు సరఫరా అవుతున్న సరుకులు సరైన తూకం లేకుండా సరఫరా చేస్తున్నందున రేషన్ డీలర్లు నష్టపోవుచున్నందున సరుకులు సరైన తూకం చేసి పంపుట మరియు హమాలీల పెత్తనం నిలువరించుట గురించి.శాసనసభ ఎన్నికల సంధర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిగారు రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు కనీస వేతనం రూ..5,000/- మరియు క్వింటాలుకు రూ.300/- కమీషన్ ఇస్తామని మరియు 9 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీకి హామి ఇచ్చియున్నందున అట్టి హామిని అమలు చేయాలని తమరికి మనవి చేయుచున్నాము.రేషన్ డీలర్ అకాల మరణం సంభవిస్తే రూ.20,000/- దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం, మరియు ఇన్సూరెన్స్ రూ..10,00,000/- అందించి డీలరు కుటుంబాన్ని ఆదుకోవాలని తమరికి మనవి చేయుచున్నాము.రేషన్ డీలరు షాపులకు వచ్చే సరుకును దింపుడు హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలి. కోవిడ్,కరోనా సమయాల్లో మరణించిన రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే ఎక్స్రేషియా ఇవ్వాలి. రేషన్ షాపులకు తూకం తక్కువ బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నవాటిని వాపసు తీసుకోవాలి. రేషన్ డీలర్లపై హమాలిల దౌర్జన్యం మరియు హమాలి ఖర్చులు కాకుండా చాయ తాగడానికి లారీ డ్రైవరు బత్తా అని గొడవపడి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కావున మాయందు దయవుంచి పై విషయములను పరిశీలించి మా ఇబ్బందులను తొలగించి రేషన్ షాపులలో 9రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేయగలరని తమరిని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వనపర్తి రేషన మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి పుల్లారెడ్డి సహదేవ్ శివరాములు గోపాల్ పెద్ద ఎత్తున రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# తెలంగాణలో గుండా రాజకీయ

# పాలన కొనసాగుతుంది.



**సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.**

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23:**

మెదక్ జిల్లా.నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ నుంచి శివంపేట గోమారం గ్రామానికి విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడిని గురించి ఎమ్మెల్యే సునీత త లక్ష్మారెడ్డిని మాజీ మంత్రి హరీష్ రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూరాష్ట్రంలో ప్రజా పాలన కాదు గుండెల రాజ్యం నడుస్తుంది. ప్రజల యొక్క హక్కులను పూర్తిగా కాలరాయిలాపడ్డాయి. కానీ మొన్నటికి మొన్న సిద్దిపేటలో కార్యాలయం పై దాడి రాత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటి పై దాడి కావచ్చు. ఒక గుండా రాజ్యం తలపించే విధంగా పాలన కొనసాగుతుంది. తెలంగాణ ఉన్న మంచి పేరు మంట కలిపి బీహార్ రాష్ట్రం లాగా, ఒక రాయలసీమ ఫ్యాక్షనిస్టులాగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది. సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వ ప్రచారంతో జరిగిన దాడి. ఈ నియోజకవర్గ నాయకులు కావచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే మాటల ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ చూస్తుంది. ఇంట్లో ఎమ్మెల్యే లేరు కానీ గత కొన్ని సంవత్సరాలు ఈ దారిలో వినాయక ర్యాలీలు ఎప్పుడూ తీయలేదు. ఉద్దేశపురముగా దాడి చేయాలని సంకల్పంతో సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటిముందు దారిలో ర్యాలీగా తీసి పటాకులు కాల్చడం ఇంట్లోకి పటాకులు పారవేయడం, ఇంట్లోకి చొరబడి పిల్లలపై దాడి చేయడం జరిగింది. ఎస్పీ గారితో మాట్లాడి వెంటనే కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన వీడియోలో చాలా స్పష్టంగా కనబడుతుంది. ఈ కాంగ్రెస్కు ఉండాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయసంస్థ చర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియువివిధ మండలాల మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ మండల గ్రామ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు మరియు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లు కేటాయించకుంటే

# ఆత్మహత్యలకైనా మేము సిద్ధం



**జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున లబ్దిదారుల నిరసన ధర్నా అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు**

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు అర్హులైన లబ్దిదారులను గుర్తించి పట్టాలిస్తే వారికి అధికారులు ప్లాట్లు అలాట్మెంట్ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని తమకు వెంటనే అలాట్మెంట్లు చేయాలని డిమాండ్ చేస్తూ డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి కొత్తబస్టాండ్ వద్ద బైటాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ అధ్యక్షులు షేక్ నయిమ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన 804మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తూ పట్టాలిచ్చి పది నెలలు గడుస్తున్నా అధికారులు నేటికి మాకు అలాట్మెంట్లు చేయడం లేదన్నారు. ఈ విషయమై మూడు నెలల కిందట జిల్లా కలెక్టర్ ను కలసి విన్నవిస్తే కొన్ని నిర్మాణ పనులు మిగిలి ఉన్నాయని అవి పూర్తి చేసి ఇస్తామని చెప్పి ఆరు నెలలు అవుతున్నా నేటికి ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. లబ్దిదారులంతా నిరుపేదలని సొంత ఇండ్లు లేక అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొందరు పాత ఇండ్లలో ఉంటూ అవి కూలి పోవడంతో నిరాశ్రయలుగా మారారని అన్నారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇచ్చి అలాట్మెంట్లు ఎందుకు చేయడం లేదని ముఖ్యమంత్రి, మంత్రులను ప్రశ్నించారు. లబ్దిదారులంతా పార్టీలకతీతంగా ఉన్నారని వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అలాట్మెంట్ చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునేందుకు కూడా మేము వెనుకాడబోమన్నారు. రెండు రోజుల్లో మా ఇండ్లు మాకు అలాట్మెంట్ ఇవ్వని పక్షంలో మూడోరోజు మేమే తాళాలు పగలగొట్టి గృహప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు కలుగచేసుకొని ధర్నా నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ సభ్యులు ఎం.డి.రఫీ, రాచకొండ ఉపేందర్, దుబ్బ సైదులు, మెగావత్ రవినాయక్, ఎస్.కె. నసీర్ బాబా, గుండా వెంకన్న, ఎస్.కె.ఆశా, ఎస్.కె. హుస్సేన్బీ, కమ్మలపల్లి నీలమ్మ, కాటూరి భిక్షమ్మ, ఎస్.కె. హాసినా, అండెం శారద, రామిని, బానోతు నాగమణి, మోరం నగేష్, నూకల నాగ రాజులతో పాటు దివ్యాంగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను

# పరిష్కరించిన తిరుపతి రాథోడ్.



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 :**

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని, భిక్యా తండా గ్రామపంచాయతీలో సీత్య తండాలో రెండు రోజులుగా త్రాగునీరు రావట్లేదు.వాటర్ పైప్ మరమ్మత్తులు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో శివంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ కాంగ్రెస్ పార్టీ త్రాగునీటి సమస్యను వాటర్ పైపులకు మరమ్మత్తులు చేయడంతో త్రాగునీటి సమస్యను తీర్చడం జరిగింది.

# పోలీస్ ప్రజావాణికి 20 ఫిర్యాదులు......



**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అడ్డిష్నల్ అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఈ రోజు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ప్రజావాణి ఈకార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలుచేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 20 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి ఈకార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. భార్యాభర్తల ఫిర్యాదులు 03పరస్పర గొడవలు 03భూ తగాదాలు 14.

# గురుకులాలకు ప్రభుత్వ స్థలం గుర్తించి

## "సొంత భవనాలు నిర్మించాలి"



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కి వినతి సమర్పించిన ఎబిఎస్ఎఫ్ స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, జిల్లా మాజీ అధ్యక్షుడు శనగరపు రాజేంద్రప్రసాద్

**వరంగల్, సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):**

ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా పరిధిలోని ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు మంచినీటి సౌకర్యం మరుగు దొడ్లు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ.. విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు ప్రతీ నెలకు ఒక్కొక్క గురుకుల పాఠశాల కు అద్దె భవనానికి ప్రభుత్వం లక్షకు పైచిలుకు అద్దె చెల్లించినప్పటికీ విద్యార్థులకు సరైన వసతులు కేటాయించలేక పోతున్నారని అన్నారు. కావున వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను కోరగా ఇట్టి విషయంపై వెంటనే స్పందించి వరంగల్ జిల్లా పరిధిలోని నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట, ప్రాంతాలలో ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో గురుకుల పాఠశాల కళాశాల లకు సొంత సొంత భవనాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని అన్నారు. గురుకులాల పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గారికి ఎబిఎస్ఎఫ్ , స్వేరోస్ ఇంటర్నేషనల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో శనిగరాపు సాజన్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల హక్కులకై ఛలో కలెక్టరేట్

**ధర్నా మరియు ర్యాలీ కార్యక్రమం విజయవంతం ముఖ్యఅతిథిగా తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు వరంగల్, సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):**



తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్ ) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద ధర్నా మరియు వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ శారద దేవి ని కలసి కార్మికులకు జరుగుతున్న ఇబ్బందుల పట్ల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్యేశించి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరించి వేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం సరేంది కాదని తెలియజేస్తూ.. అదేవిధంగా వరంగల్ మహానగరంలో దాదాపుగా 20 లేబర్ అడ్డలు ఉన్నాయి. అక్కడికి వివిధ గ్రామాల నుండి వివిధ డివిజన్లో నుండి వేలాదిమంది కార్మికులు రోజువారి పని కోసం వచ్చి పోతుంటారు. ఆ లేబర్ అడ్డాల దగ్గర కనీస సౌకర్యాలు లేక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళ కార్మికులకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల భద్రత సదుపాయాలను గుర్తించి తగు న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్ ను కోరిన కార్మిక సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 :**

మెదక్ జిల్లా. శివంపేట మండలం కొంతన్ పల్లిలో తూప్రాన్ అంబేద్కర్ యూత్ సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ యూత్ సభ్యులు కౌన్సిలర్ మామిడి వెంకటేష్ ఆధ్వర్యంలో తరలివచ్చిన దళిత సంఘాలు అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు. విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో డీజీపీ ఆఫీస్ ముట్టడిస్తాం: మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 23:**



మెదక్ జిల్లా. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి నివాసం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. గోమారంలోని హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ఫ్యాక్షనిజం నడుస్తుందని విమర్శించారు. డిజిపి స్పందించి ఎమ్మెల్యే ఇంటి పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని, లేకపోతే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి డీజీపీ ఆఫీస్ ని ముట్టడిస్తామని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రెడ్డి,ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా మాజీ ఎంపీపీ పురం సంఘం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి : తపస్



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 :**

మెదక్ జిల్లా. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ మండల శాఖ ఆధ్వర్యంలో మాచారం, రాజ్ పల్లి, కాజిపల్లి, మంబోజి పల్లి పాఠశాలల్లో తపస్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ బదిలీ అయినా ఉపాధ్యాయులు వెంటనే రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఎ లను,జీ పి ఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాసరావు,ఫణిందర్, పాండరీ, వెంకటేశం, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరణ వార్త బాధాకరం

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**

**మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్.**



జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా విశేష సేవలు అందించి గ్రామీణ ప్రజల్లో సైతం మంచి అవగాహన పెంపొందించుకున్న వ్యక్తి సమ్మిరెడ్డి అని ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం నాడు స్థానిక హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో జమ్మికుంట పట్టణంలోగల ఎంపీఆర్ గార్డెన్స్ లో దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సిద్ధాంత పరంగా కాంగ్రెస్ నమ్ముకున్న వ్యక్తి సమ్మిరెడ్డి అని,మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యుడిగా కాంగ్రెస్ లో కొనసాగాడని,ఇలా అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని అని భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.సమ్మిరెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకునే లోపే ఆయన మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు.అనంతరం మారుతినగర్లోని గట్టయ్య నివాసానికి వెళ్లారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే ఇంటి పై దాడి, నలుగురిపై కేసు నమోదు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 :**

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి మూడు గంటల సమయం లో

గోమారం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అదే గ్రామానికి చెందిన ఫిర్యాది పందిముక్కులా మాణిదీప్ తండ్రి ఆంజనేయులు ను మరియు మరో ముగ్గురిపై దౌర్జన్యం గా దాడి చేసినారు.అని మణిదీప్ దరఖాస్తు ఇవ్వగ శివంపేట పోలీస్ వారు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది.

# రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుంది:: కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజం. ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం.

## ములుగు సెప్టెంబర్ 23:(ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ).



రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండాల రాజ్యం నడుస్తుందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో, మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు.సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేట లో నా కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండా యిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుందని హరీశ్‌రావు తెలిపారు.కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడితెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.నిన్న సునీతా లక్ష్మారెడ్డి మీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రం లోని, కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయని, ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశ పూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు కాల్చడం, ఇంట్లోకి పటాకులు విసరడము ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని హరీశ్‌రావు పేర్కొన్నారు.పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు..ఇప్పుడే ఎస్పీ, ఐజీతో మాట్లాడాను.వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నది. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేతిలోని ఫోన్ లాక్కోని నెట్టేస్తే, ఆయన కింద పడిపోయాడు. పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడు తున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు.పోలీసు అధికారులు ఒక విషయం గుర్తుపెట్టుకోండి, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.. ఏనాడైనా ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా? ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయనీ ,కాంగ్రెస్ గూండాల రాజ్యంలో ఎఫ్ఐఆర్ ఫైల్ చేయరు.. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయరా?.. వెంటనే గోమారంలో దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి. దాడిని ప్రోత్స హించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.రాయలసీమ లాంటి ఫ్యాక్షన్ పరిస్థితులు తెలంగాణలో..నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కి కూడా వెళ్తాం. దాడి చేసిన వారికి శిక్ష పడేదాకా వదిలిపెట్టబోమని, ఇది ప్రజా పాలన కాదు... గూండాల పాలన... మా ఓపికకు కూడా ఒక హద్దు ఉంటదనీ, పోలీసులు ఇలాంటి దాడులను కట్టడి చేయడంలో విఫలమైతే, రాయలసీమ లాంటి ఫ్యాక్షన్ పరిస్థితులు తెలంగాణలో కూడా వచ్చే అవకాశం ఉందనీ, తెలంగాణ ప్రాంతంతో, తెలంగాణ ప్రజలతో మాది పేగు బంధం. ఎక్కడ ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా మేము చాలా జాగ్రత్తగా వ్యవహ రిస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వం పోలీసులు కూడా వ్యవహరిస్తే మంచిది. ఇంట్లో చొరబడి దాడి చేసిన వారిని అరెస్టు చేసి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉందని నిరూపించుకోవాలి. డిజిపి పదవికి గౌరవం తెచ్చే విధంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరు వెళ్లిన వారిని ఉపేక్షించవద్దు అని సూచి స్తున్నాము. ఈ ఘటనపై డీజీపీ వెంటనే స్పందించి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ఒకవేళ అరెస్టు చేయనట్టయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హరీశ్‌రావు హెచ్చరించారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో జమ్మికుంట విద్యార్థులు




## కరాటే మాస్టర్ సుంకరి యాదయ్యను అభినందించిన తల్లిదండ్రులు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణ పరిధిలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో సోమవారం రోజున జమ్మికుంటకు చెందిన విద్యార్థులకు ఇటీవల హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలలో అత్యంత ప్రతిభను కనబరచి బంగారు పథకాలు గెలుపొందిన విద్యార్థులకు సోమవారం రోజున జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలలో ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ ఊడుగుల సురేష్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ , సర్టిఫికెట్లను అందజేశారు. గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ సుంకరి యాదయ్యను, అభినందించి శాలువాతో సత్కరించారు..

# అర్చక రత్న అవార్డు అందుకున్న... ఆరుట్ల నరసింహాచార్యులు

## ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ సీతారాముల అర్చకుడైన. ఆరుట్ల నరసింహా చార్యులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అర్చక జ్యోతిష సభలో తిరుపతి మరియు శ్రీకాళహస్తి దేవస్థాన ప్రధాన అర్చకుల చేతుల మీదుగా అర్చక రత్న అవార్డును అందుకున్న ఆరుట్ల నరసింహచార్యులు ఈ సందర్భంగా నరసింహచార్యులు మాట్లాడుతూ చిన్నతనం నుండే ఆగమ శాస్త్ర ఆరాధన విధానమును భక్తిశ్రద్ధలను పులికి పుచ్చుకొని అంకితభావంతో చేస్తున్న చివరన గుర్తించి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకాళహస్తి దేవస్థానం అర్చకుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆగమ శాస్త్రంలో నేను చేసిన అనేక కార్యక్రమాలను గుర్తించి అవార్డు రావడం చాలా సంతోషకరమని తిరుపతి దేవస్థానం అర్చకులకు శ్రీకాళహస్తి దేవస్థానం అర్చకులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు వదల దేవస్థానం శ్రీరాముల వారి అర్చకులు ఆరుట్ల నరసింహచార్యులకు అర్చక రత్న అవార్డు తీసుకున్నందుకు ఓదెల మండల ప్రజలు నాయకులు పురోహితులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి జిల్లా కలెక్టర్‌కోయశ్రీ హర్ష



## ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (27) దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పి.ఊపేందర్ ఎస్సీ కార్పొరేషన్ కింద సబ్సిడీపై ఆటో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన ఎం.మల్లా రెడ్డి తన ఇంటిని దౌర్జన్యంగా కూలగొట్టి ఆక్రమించుకోవడానికి తనను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. రామగుండం లోని కృష్ణ రామగుండం లోని కృష్ణ నగర్ కాలనీవాసులు ఏ.రాజేశం కృష్ణానగర్ లో ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గల్లీలో 30 అడుగుల రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి అక్రమ నిర్మాణాన్ని జిల్లా టాస్కోర్స్ కమిటీ , రామగుండం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన ఏ.లలిత తనకు 50% ఫిజికల్ డిసేబిలిటి ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఏ.బుచ్చమ్మ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ లో ఉచిత విద్యుత్తు రావడం లేదని, కరెంట్ బిల్లు కూడా అధికంగా వస్తుందని, తన భర్త అనారోగ్యంతో ఉన్నారని, అధిక బిల్లు చెల్లించలేకపోతున్నామని తమకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ ట్రాన్స్ కో అధికారికి రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడి సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 23: సోమవారం వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయం ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంద ర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివృద్ధి పనులలో వేగం పెంచి , ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో విక సించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పం ను పర్శిలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ ములో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారు ని ఏర్పాటు చేయాలని, పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అధికారి మల్లేశం, ఇర్రిగేషన్ డి ఈ. రవీందర్, తహసిల్దార్ సదానందం, ఎంపి డి ఓ రాజు, ఆర్ ఐ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతోత్రాగునీటిసమస్యతీర్చినవెంకట్రామి రెడ్డి.

## శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23:



గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నివారణకు తన వంతు కృషి చేస్తున్నట్లు శివంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నారు. శివంపేట మండలంలోని కొంతన్ పల్లిలో తన సొంత నిధుల నుండి 35,000 వేల రూపాయలతో నూతన సింగిల్ పేజ్ మోటర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామంలో నీటి ఇబ్బందులు రాకుండా చూడడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# అచ్యుతాపురం రోడ్డు, కల్వర్టును పరిశీలించిన

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి వెళ్లే రహదారిని, ఆ మార్గంలోని కుంగిపోయిన కల్వర్టుని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు సోమవారం పరిశీలించారు. ముందుగా అచ్యుతాపురం గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకుడు సోందే మల్లు దొర సతీమణి రమణమ్మ భౌతికకాయానికి నివాళులర్పించి సోందే మల్లుదొరను పరామర్శించారు. అనంతరం గ్రామస్తుల విన్నపం మేరకు అచ్యుతాపురం ప్రధాన రహదారిని, ఆ మార్గంలో కృంగిపోయిన కల్వర్టును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉన్న మా గ్రామానికి రోడ్డును, కుంగిపోయిన కల్వర్టును నిర్మించాలని, వర్షాకాలం వచ్చిందంటే మా గ్రామానికి రాకపోకలు నిలిచిపోయి మా గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అనే సమస్యను వివరిస్తూ, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు రేగా కాంతారావును కోరారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి పని పూర్తీ చేయించేవిదంగా సహాకరిస్తానని తెలియజేసారు. గ్రామస్తుల నుండి దరఖాస్తును తీసుకొని జిల్లా కలెక్టర్ కలిసి, సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# నంచర్ల గ్రామంలో గ్రంథాలయం

## ఏర్పాటు కు కృషి చేయండి

**గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ కు వినతిపత్రం**

**ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 23**



అందజేసిన గ్రామ యువకులు మహమ్మదాబాద్: నంచర్ల గ్రామంలోనిరుద్యోగ యువత చదువుకోవడానికి గ్రంథాలయం పున ప్రారంభించాలని ఎంతోమంది యువతకు ఉపయోగపడతాయని గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ కుసోమవారం వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంపిటీషన్ ఎగ్జామ్స్కు ప్రిపేర్ అయ్యేందుకు గ్రామంలో వందలాదియువకుల గ్రంథాలయంలో వివిధ కమిటీ టు ఎగ్జామ్స్ సంబంధించిన బుక్స్ అందుబాటులో ఉన్నట్లయితే వాటి ఎంతో మేలు చేకూరుతుందని గ్రామంలో గతంలో గ్రంథాలయం ఉండేదని దాన్ని మళ్లీ పున ప్రారంభం చేయాలనికోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ గ్రంథాల ఏర్పాటుకుతమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుధీర్, సాయి,ప్రవీణ్, సందీప్ చారి, కృష్ణ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో రేగా పర్యటన

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం మండలంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శిస్తూ రేగా పర్యటన కొనసాగింది. పర్ణశాలలోని బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం నాయకులు జోగా బుజ్జి అన్నయ్య... జోగా సీతయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న నల్లబెల్లిలోని సిక్స్ టీవీ రిపోర్టర్ కిలాని వెంకట్ తండ్రి అయిన కిలాని శ్రీనివాస్ దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు సోందే మల్లు దొర సతీమణి సోందే రమణమ్మ మరణించడంతో ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో రేగా కాంతారావు వెంట పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నెసత్యనారాయణ మూర్తి , కణితి రాముడు ,మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ. ఉపాధ్యక్షులు తునికీ కామేశ్వరరావు,అధికార ప్రతినిధి ఎండి జాని పాషా, రైతు సంఘం అధ్యక్షుడు జోగా వెంకటరమణ,సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మోతుకూరి శ్రీకాంత్, నాయకులు కొండపల్లి నరేంద్ర, పోడియం సుబ్బారావు, సోయం,నర్సింహారావు,జెట్టి రామకృష్ణ, లంక శివ,వాగే కృష్ణ, మండకం భూపతి రావు, పుడకల పల్లి శ్రీను, కొండా,బుయని వంశీ,గోసంగి కిరణ్,బుక్య రామకృష్ణతదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఐ టి ఐ లో వాక్ ఇన్ 5 వ

## ఫేజ్ ప్రవేశాలకు దరఖాస్తులు...

**ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :**

జిల్లా లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, పెద్దపల్లి నందు ఆగష్టు 2024-25 వ విద్యా సంవత్సరం మిగిలి ఉన్న సీట్ల కొరకు వాక్ ఇన్ ప్రవేశాలకు దరఖాస్తులు తేదీ 28-09-2024 ఉదయం 11.00 వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ ( %ఱ్ఱ్.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ%) నందు దరఖాస్తు చేసుకోగలరు. ముందు విడతలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆప్షన్స్ ఎంచుకొని నేరుగా ఒరిజినల్ సెర్టిఫికేట్లతో హాజరు కాగలరు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫామ్ మరియు ఒరిజినల్ సెర్టిఫికేట్లతో తేదీ 25-09-2024 నుండి 28-09-2024 వరకు ప్రతి రోజున 11.00 గంటల లోపు ప్రభుత్వ ఐ.టి. ఐ. పెద్దపల్లి నందు హాజరుకాగలరు.కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియపరిచినారు.గమనిక ప్రతి రోజు సీట్ల వేకన్సీని బట్టి తదుపరి రోజు వాక్ ఇన్ ప్రవేశాలు జరుగుతాయి.

# 68 వ స్కూల్ జోనల్ గేమ్స్

**ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**




చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు 2024 సెప్టెంబర్ 23 సోమవారం 68వ స్కూల్ జోనల్ గేమ్స్ ప్రారంభించుకున్నారు ఈ కార్యక్రమం నాకు హైస్కూల్ హెచ్ఎం బాలజీ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే కూననేని సాంబశివ మరియు డిఎస్పి ఎంఈఓ ఎంఆర్ఓ సిఐ ఎస్జీఎఫ్ నరేష్ రేపు మేడంకి ఇస్తే మిడిదొడ్డి సుజాత హాజరై జ్యోతి ప్రజ్వలన మరియు స్పోర్ట్స్ ఫ్లాగ్ ఎగరవేసి క్రీడాకారులను ఉద్దేశించి శాసనసభ్యులు కోనేనేని సాంబశివరావు మాట్లాడుతూ పిల్లలు సంతోషంగా ఆడుతూ అదే సంతోషంగా పాడుతూ ఆదే సంతోషంగా చదవాలని తద్వారా ఊరికి రాష్ట్రానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రసంగించారు ఈ యొక్క కార్యక్రమంలో ఈ రోజున కేవలం అండర్ 17 బాల బాలికలకు పోటీలు నిర్వహించారు ఈ రోజున కబడ్డీ విన్నర్స్ బాయ్స్ గర్ల్స్ టేకులపల్లి గర్ల్స్ కొత్తగూడెం వాలీబాల్ వాలీబాల్ విన్నర్స్ కొత్తగూడెం కార్యక్రమంలో కార్యక్రమంలో ఐదు మండలాల పిఈటిలు ప్రధానోపాధ్యాయులు రుద్రంపూర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో దాతల సహాయంతో అన్ని మండల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సకరం కల్పించారు.

# ఇందిరా మహిళా శక్తి సహకారంతో పౌల్ట్రీ మరియు ఐస్

## క్రీమ్ “యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే”





**గ్రామైక్య సంఘాల మహిళలను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**

వరంగల్, సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):పర్వతగిరి మండల కేంద్రములో ఇందిరా మహిళ శక్తి సహకారంతో నవజ్యోతి గ్రామైక్య సంఘం వారు లబ్ధిపొందిన పౌల్ట్రీ మదర్ యూనిట్లను నేడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఇందిరా మహిళాశక్తి సహకారంతో లబ్ధిపొందిన వెంకటేశ్వర ఐస్ క్రీమ్ ఎంటర్ప్రైజెస్ యూనిట్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.తదనంతరం ఇందిరా మహిళా శక్తి మరియు ఐవోబి బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మనోవి ఫార్మసీ ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నూతన రిబ్బన్ కట్ చేసి ఆటోలో ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రయాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిడి రమాదేవి, డీపీఎం సరిత, భవాని, దయాకర్ అధికారులు, మరియు మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపించిన

## గుంపుల ప్రభుత్వ పాఠశాల

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలంలోని గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఎస్సారెస్పీ నీరు చేరి చెరువును తలపించింది శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాలువ నీరు అధికంగా రావడంతో కాలువలో అనేకమైనటువంటి చెత్త చెదారం ప్లాస్టిక్ వస్తువులు అధికమవడంతో నీళ్లు వచ్చేయ్ కల్వర్టుకు జామ అవడంతో అధికంగా నీరు తాలూకా నుండి ప్రభుత్వ పాఠశాలలకు ప్రవేశించాయి ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నీళ్లను చూసి ఒక్కసారిగా అవ్వక్కయ్యారు పాఠశాల ఆవరణంలోనే గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి సెంటర్ ఉన్నాయి ఉదయాన్నే అంగన్వాడి సెంటర్ కి వచ్చే చిన్న పిల్లలు పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠశాలలో ఉన్న నీరు చూసి భయభ్రాంతులకు గురయ్యారు వెంటనే అధికారులు స్పందించి కెనాల్ లో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి పాఠశాల ఆవరణంలో ఉన్న నీటిని తొలగించారు.

# సంపూర్ణ పోషకాహారం పై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**




ములుగు సెప్టెంబర్ 23: తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకా హారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమవేశ మందిరం లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా జిల్లా స్థాయి లో పర్యవేక్షణ తో కూడిన అనుబంధ పోషకహారం పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ లకు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని పోషణ లోపంతో ఉన్న పిల్లల ను నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ సూచించారు.వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మహిళా అభివృద్ధి శాఖలు, రెండు శాఖలు కలిసికట్టుగా పనిచేసి (0బి5)ఐదు సంవత్సరాలు పిల్లల అతి తీవ్ర, తీవ్ర పోషకాహార లోపం, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని రెండు శాఖల అధికారులకు ఆదేశించారు.పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి పోషకా హారం పై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి స్టేట్ న్యూట్రిషన్ కన్సల్టెంట్ నరసింహ రావు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా పోశాకాహార లోపంతో ఉన్న పిల్లల ను గుర్తించి వారిని ఎస్ ఎస్ పి కార్యక్రమం లో భాగం చేసి, వారికి అందించాల్సిన పోషకాహార చికిత్స ను వివరించారు.(0బి5) ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల, తీవ్ర లోప పోషణ ,బరువు తక్కువ ఉన్న పిల్లల ఎదుగుదలకు పోషణ ఒక అడ్డంకిగా మారుతుందని, పిల్లలలో పోషకాహార లోపం రూపాన్ని ,రూపుమాపడానికి లేదా, తగ్గించడానికి వివిధ అనుబంధ పోషక ఆహార కార్యక్రమాలు రూపొందించ బడుతున్నాయని తెలుపుతూ, పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా వయసు ఆధారిత ఎదుగుదలకు సంబంధించిన అభివృద్ధి పెంపొందించడం కొరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్తంగా ఒక సమగ్రమైన కార్యాచరణను గ్రామ పరిధిలో తయారు చేయడానికే, పర్య వేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమం రూపొందించారని తెలిపారు. అంగన్వాడి కేంద్రం వారిగా గుర్తించబడిన సామ్ పిల్లల జాబితాను రూపొందించి, ఆ పిల్లలకు ఆకలి పరీక్ష ,ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రత్యేకమైన ఆహారం అనగా బాలమృతం ప్లస్ ఇవ్వడం జరిగిందని ఈ ప్రక్రియ మంచి ఫలితాలు వచ్చాయని ఈ ట్రైనింగ్ లో తెలిపారు. పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించడం, వారిని బరువు తక్కువగా వర్గీకరించడం , ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అలాగే వారికి హెల్త్ సప్లమెంటరీ అనుబంధ పోషకాహారం ఇవ్వడం, పిల్లలు ఎవరికైనా న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ కు, అవసరమైతే రిఫర్ చేయడం అలాగే అటువంటి పిల్లలకు ఆరు నెలల వరకు ఫాలో అప్, చేయడం మొదలగు విషయాల పైన ఈ ట్రైనింగ్ లో వివరించడం జరిగింది. పల్లె బస్తి దవఖానలో జరిగేవి. ఎచ్ .ఎస్ .ఎన్. డి కార్యక్రమం కోసం మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం అలాగే అట్టి కార్యక్రమానికి మండల వైద్యాధికారి పాల్గొనేలా కోఆర్డినేట్ చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు కోఆర్డినేట్ చేసుకొని పిల్లల గ్రోత్ మానిటరింగ్ కొరకు పిల్లల జాబితాను తయారు చేసుకోవాలని అలాగే ఆరోగ్య తనిఖీలు, రిఫర్ వారి జాబితాను తయారు చేయాలని అటు తరువాత డిశ్చార్జ్ అయిన పిల్లలను ఆరు నెలల వరకు ఫాలో అప్ చేయడానికి హెల్త్ సూపర్వైజర్లు తగిన మద్దతు అందించాలని తెలిపారు. అతి తీవ్రత మరియు తీవ్రలోప పోషణ మరియు బరువు తక్కువగా ఉన్న పిల్లల జాబితాను న్యూట్రిషన్ మరియు హెల్త్ ట్రాకింగ్ సిస్టం నందు డేటాని నమోదు చేయాలని అట్టీ వారిపై రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రెగ్యులర్ గా రివ్యూలు నిర్వహించబడు తాయని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంచార్జి డి డబ్ల్యు ఓ. శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ. అప్పయ్య, విపిన్, సిడిపిఓ లు ప్రేమలత, ముత్తమ్మ, మెడికల్ సిబ్బంది, బ్లాక్ కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల లో మౌలిక సదుపాయాల కోసం తాసిల్దారికి వినతి పత్రం...

## తాటికొండ కృష్ణమాచార్యులు



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల గ్రామానికి మౌలికమైన వసతులు కల్పించాలని ఓదెల తాసిల్దారు బి.యాకన్న కు వినతిపత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచార్యులు ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఓదెల మండలానికి సరి అయినటువంటి బస్సు సౌకర్యం లేక ఆలయానికి వచ్చే భక్తులు మండలానికి వచ్చే వివిధ పనుల మీద తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని దాని వలన రెవెన్యూ రవాణా సౌకర్యం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని గత 2006లో నిర్మాణం చేసిన తాసిల్దార్ భవనం పూర్తిగా శిథిలమై పరిస్థితికి ఏర్పడడంతో నూతన భవనం ఏర్పాటు చేయాలని అదేవిధంగా మండల కేంద్రంలో మండల కేంద్రానికి నెల దిక్కుల రహదారులు నిర్మాణం నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఓదెల తారకరామ కాలనీ నుండి కొల్లూరు వరకు మిగిలిపోయిన రోడ్డును పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణమాచార్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను చిత్త శుద్ధితో హమలు చేయాలి

**హామీలను నెరవేర్చకపోతే ఆందోళనలకు పూనుకుంటాం**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు - రాము డిమాండ్**

**ప్రజా గొంతుక సెప్టెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**






అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో హమలు చేయాలని,ఆలా నెరవేర్చకుంటే ఆందోళనలకు పూనుకుంటాం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము,గోకినపల్లి ప్రభాకర్ లు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.సోమవారం నాడు దమ్మపేట మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డులో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వీరు పాల్గొని మాట్లాడుతూ.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని,ఇండ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఇల్లు లేని అందరికీ ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని,మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో వైద్య క్యాంపులు నిర్వహించాలని,ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని,గ్రామాలలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని,గ్రామాల్లో బ్లీచింగ్,దోమల మందు పిచికారి చేయాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం భారీ ప్రదర్శనగా మార్కెట్ యార్డ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,తదనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది.ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చింది,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు పూర్తిగా కావస్తుంది.కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని ఈ డిమాండ్ల సాధన కోసం అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని,అరులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని,గృహజ్యోతి పథకాన్ని అమలు చేయాలని ఆరు గ్యారంటీలని తక్షణమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికుల ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్,మండల నాయకులు ఊకే అప్పారావు,కుర్సం ముత్యాలరావు,కిసరి వెంకటేష్,బండి ఆదినారాయణ,కాకా వెంకటేష్,తామా రాముడు,కుంజా కాంతారావు,కొండ్రు లక్ష్మి,కాకా రమేష్,ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు,వాడే గిరి,సోయం శ్రీను,కారం నాగేష్,సోయం సితారములు,ఐఎఫ్టియు నాయకులు కిసర్ వెంకటేష్ జుజునూరి నాగరాజు,రొక్కోలా అనిల్ కుమార్,పి ఓ డబ్ల్యు నాయకులు సున్నం లక్ష్మి, వాడే జయ,వరలక్ష్మి, మహాలక్ష్మి,జుంజునురి ముక్తేశ్వరి,గంగాధర నాగమణి,సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# బాలికల భవిష్యత్తుకు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

**లైంగికవేధింపులపైమౌనంవీడండిపోలీస్,వారిసహాయం పొందా జిల్లాపోలీస్,శాఖఅధికారులు.**

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**



జోగులాంబగద్వాలజిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్,స్టేషన్,లపరిదిలోపాఠశాలలు,కళాశాలలో మరియు గ్రామాల్లో పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించిన పోలీస్ అధికారులు.ఈ సందర్భంగా పోలీస్ శాఖఅధికారులుమీడియాతోమాట్లాడుతూ,బాలికలమంచిభవిష్యత్తుకువెలుగులుఅందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగావారినిప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు నిరాదరణకుగురైనబాధిత బాలికలు మౌనంవీడి నిర్భయంగా పోలీసుల దృష్టికితీసుకొచ్చివేదింపుల నుండి బయట పడాలని ఆయా పోలీస్ స్టేషన్,లఎస్సైలుఅన్నారు.సోమవారం జిల్లాఎస్పీ టి.శ్రీనివాసరావు,ఆదేశాల మేరకు బాలికలపై ఏలాంటిరూపంలోనైనాలైంగికవేదింపులుజరిగేందుకు అస్కారం ఉంది, అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తులో వచ్చే ఉద్యోగాలు కోల్పోవడం,స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్,టచ్,గురించిబాలికలకులైంగికవేదింపులపట్లచైతన్యంచేయుటకు జిల్లా లోని అన్ని పోలీస్టేషన్,లపరిదిలో ఒక పాఠశాల/ కళాశాల మరియు ఒక గ్రామాన్నిఎంపికచేసుకొనివిద్యార్థులకు,తల్లిదండ్రులకు పిల్లల పై జరిగే లైంగికనేరాలపైఅవగాహనసదస్సునిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులుమాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తు కువెలుగులు అందించాల్సిన,బాధ్యతప్రతిఒక్కరిపైఉన్నదని పోలీస్ అధికారులు అన్నారు. బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని, శ్రద్ధతో ప్రణాళికప్రకారంచదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని,ఉపాధ్యాయులసూచనలుపాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలనివారుఅన్నారు.బాలికల పై జరిగే లైంగిక వేదింపులకుకొత్తచట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలోఉండేనిందితులుజైలుశిక్షలు,అనుభవించడం తో పాటు భవిష్యత్తు లో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హుతలు కోల్పోతారని, అలాగే పెళ్లిసంబంధాల,సమయంలో సమాజంలో వారిపైచెడుఅభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకువెళ్తున్నప్పుడుఎవరితోస్నేహంచేస్తున్నారు వారు ఏలాంటి చెడుఅలవాట్లకుఅలవాటు అవుతున్నారు అనే విషయాలుగమనించాలని,అవసరంమేరకుమంచి పనులకు మొబైల్స్ వాడాలని,దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయిబంగారుభవిష్యత్తునునాశనంచేసుకోవద్దుఅనివారుసూచించారు.బాలికలులేదామహిళలుఎలాంటివేదింపులకు గురైనవెంటనేసంబంధిత పోలీస్ లేదా షి టీం నం 8712670312,లేదా డయల్ 100కుకాల్,చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడంజరుగుతుందనీవారుతెలియజేశారుజిల్లాలోబాలికలు,మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది, ఆయా కేసులలో నిందితులుగా ఉన్నావారికితప్పకుండా శిక్షలు పడేందుకుపోలీస్ శాఖ కృషి చేస్తుందని వారుతెలియజేశారు.ఈ,కార్యక్రమంలోసంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సైలు,ఆయాపాఠశాలకళాశాల ప్రిన్సిపాల్ లు, పాఠశాలల విద్యార్థులు, గ్రామాల ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ ల పరిదిలో నిర్వహించిన సదస్సుల పాఠశాల/ కళాశాలమరియుగ్రామంఐజపట్టణంలోనిహరిహరజూనియర్,కళాశాల(డి.ఎస్పిసత్యనారాయణముఖ్యఅతిథిగాపాల్గొన్నారు).శాంతి నగర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలశాంతి నగర్,రాజోలిజిల్లాప్రజాపరిషత్,పాఠశాలరాజోలి,మనోపాడ్ ప్రభుత్వ జూనియర్,కాలేజి ,మనోపాడ్(శాంతి నగర్ సీఐ టాటా బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు)గద్వాల్ టౌన్ బాలికల ఉన్నత పాఠశాల, గద్వాల,గట్టు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్కూల్ గట్టుకేటిదొడ్డి జిల్లా పరిషత్ పాఠశాలనందిన్నెగద్వాల్ రూరల్ జిల్లా పరిషత్ పాఠశాలఅనంతపురందరూర్,గార్లపాడుప్రాథమిక పాఠశాలమల్దకల్ జూనియర్,కాలేజి,మల్దకల్.కోదండ పూర్ కోదండ పూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలఇటిక్యాల సరస్వతి స్కూల్ ఎర్రవల్లిఅలంపూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లింగన్వాయిఉండవెల్లి జిల్లాప్రజాపరిషత్,పాఠశాల ఉండవల్లి లలో ఆయా మండలాల ఎస్ ఐలఆధ్వర్యంలోఅవగాహనసదస్సునిర్వహించారు.

ప్రజా గొంతుక

మంగళవారం 24 సెప్టెంబర్ 2024

# స్వార్థం కోసమే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు

## నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్ కుమార్



**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**

గత కొన్ని రోజులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో వారి పెత్తనం కోసం పని కట్టుకొని అపర భగీరథుడు, ప్రజా సేవకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు .ఇది ముమ్మాటికి అవాస్తవం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం, అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డి కి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారు, ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు, వీరి యొక్క స్వార్థ రాజకీయాలు ఎక్కువ రోజులు నిలువని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు .మరియు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల, జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డి ని విమర్శించడం పనికిమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.